కబ్జాలపై కన్నెర్ర

- పలు చోట్ల అక్రమ నిర్మాణాలు కూల్చివేత
- కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

జవహర్‌నగర్‌లో బృహత్ పట్టణ ప్రకృతి వనంలో నాటిన అక్రమ రాళ్లను తొలగించిన కార్పొరేషన్ సిబ్బంది

జవహర్‌నగర్, మార్చి 6: సర్కారు భూములను ఆక్రమించి రాత్రికి రాత్రే అక్రమ లేవుట్‌లు వేస్తూ పేదలను మోసం చేస్తూ ప్రభుత్వ భూములను కొల్లగొట్టలని చూస్తున్న అక్రమార్కులను వదిలిపెట్టమని కమిషనర్ ఎన్ వసంత హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సర్వే నెం. 673/పి బృహత్ పట్టణ ప్రకృతి వనానికి ప్రభుత్వం కేటాయించగా అదును చూసి కబ్జాదారులు హద్దురాళ్ళను నాటారనే సమాచారం మేరకు కమిషనర్ ఎన్.వసంతత ఆదేశాల మేరకు టీపీఎస్ స్రవంతి సమక్షంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి గురువారం రాళ్ళను తొలగించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ ప్రజా అవసరాలకు కేటాయించిన భూముల్లో ఫెన్సింగ్ వేసి, సూచికబోర్డులు ఏర్పాటు చేసి కాపాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పాండు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫెన్సింగ్ కూల్చివేసిన కాప్రా రెవెన్యూ అధికారులు

అక్రమంగా వేసిన ఫెన్సింగ్ కూల్చివేత

కాప్రా: కాప్రా మండలం సాయిబాబానగర్ పరిధిలోని సర్వే నంబర్ 710/1లో అక్రమంగా ఫెన్సింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేయడంతో కాప్రా రెవెన్యూ సిబ్బంది జేసీబీతో గురువారం ఫెన్సింగ్‌ను కూల్చివేశారు. పద్మశాలి టౌన్ షిప్ ఎదురుగా ఉన్న ఈ స్థలంలో ఇటీవల అక్రమ ఫెన్సింగ్ కూల్చివేసినప్పటికీ మళ్లీ ఫెన్సింగ్ చేపట్టడంతో రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. సదరు వ్యక్తులపై జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాప్రా తహసీల్దార్ మాట్లాడుతూ పద్మశాలి టౌన్ షిప్ ఎదురుగా ఉన్న సుమారు 2.35 ఎకరాల స్థలం సర్వేనెంబర్ 710/1 లోని ప్రభుత్వ స్థలమని సర్వే ఉన్నతాధికారులు నిర్ధారించినట్టు పూర్తి రికార్డులు ఉన్నా యని అన్నారు. పలువురు సదరు ప్రభుత్వ స్థలంలో ఫెన్సింగ్ చేపడుతు న్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ప్రభు త్వ స్థలంలోకి అక్రమంగా ప్రవే శించి ఫెన్సింగ్ నిర్మాణా లు చేపట్టిన వారిపై కఠిన చర్యలు చేపడుతామని హెచ్చరించారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

దినకర్‌నగర్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబితా కిశోర్

మల్కాజిగిరి, మార్చి6: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా కిశోర్ అన్నారు. గురువారం దినకర్‌నగర్ కాలనీలో సంక్షేమ సంఘం సొంత నిధులు రూ.5 లక్షలతో చేపట్టే డ్రైనేజీ నిర్మాణ పనులకు కార్పొరేటర్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కిశోర్, విజయ, అమర్, నందకిశోర్, ప్రసాద్ కిరణ్, వెంకటయ్య, సందీప్ , సంతోశ్ , లోకేశ్, సతీశ్, ప్రభాకర్, మోసిన్, రాజు, అనిల్, జమేదార్ , మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

సామాగ్రిని పంపిణీ చేస్తున్న హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షుడు విజయ్‌కుమార్

శామీర్‌పేట, మార్చి 6 : ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదువుకుని 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమర్యాంకులు సాధించాలని హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. మూడుచింతలపల్లి మండలం కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు క్రమశిక్షణతో కూడిన ప్రణాళిక అవసరం అన్నారు. పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు నెమరు వేసుకుంటునే ఉపాధ్యాయులు చెప్పిన మెలకువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు దాత నాగేశ్, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

13న నాగారంలో తైబజార్ వేలం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 6: తైబజార్‌కు ఈనెల 13న వేలం వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం మున్సిపల్ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తైబజార్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని, వేలం పాటలో పాల్గొనే వారు రూ. 2లక్షల మున్సిపల్ కమిషనర్ నాగారం పేరున డీడీ తీసి ఈనెల 13న గురువారం ఉదయం 11.30 గంటల్లోపు కార్యాలయంలో సమర్పించి వేలంలో పాల్గొనాలని కమిషనర్ సూచించారు.

పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

సోమారం గ్రామంలో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

బోడుప్పల్‌లో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మంద సంజీవరెడ్డి

మేడ్చల్ రూరల్, మార్చి 6: మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో గురువారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులు ఆలయ ప్రాంగణంలో వేద పండితులు హోమాలు, అభిషేకాలు జరిపి గురువారం అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామ ప్రజలకు ఉండేటట్లు చూడాలని ఈ సందర్భంగా అమ్మవారు వేడుకుని మొక్కులు సమర్పించారు. సాయంత్రం మహిళలు బోనాలు ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ నాయకులు రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి దర్శన్, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే

బోడుప్పల్: నగర పరిధిలోని 15వ డివిజన్ లక్ష్మారెడ్డి కాలనీలో గురువారం పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, నాయకులు రవి గౌడ్, రేణుక రవికుమార్, నర్సింగ్ నాయక్, రాజుగుప్త, కుమార్,కాలనీవాసులు పాల్గొన్నారు.

కదిలిన యంత్రాంగం.. ఫలించిన సేవ్ గురుకుల్ ఉద్యమం

ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాలయాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న ఉమ్మడి జిల్లా గురుకుల కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

ఘట్‌కేసర్,మార్చి 5:ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాలయానికి పూర్వవైభవం కల్పించాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ చేపట్టిన ఉత్తరాల ఉద్యమానికి మద్దతుగా 'నమస్తే తెలంగాణ' ప్రచురించిన వరుస కథనాలతో జిల్లా యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. గురుకుల్ విద్యాలయం వాస్తవంగా ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పూర్వ విద్యార్థుల డిమాండ్లపై అధ్యయనం చేసేందుకు అధికారులు ముందుకొచ్చారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహాత్మాగాంధీ, జ్యోతిరావుపూలే గురుకుల విద్యాలయాల రీజినల్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి గురువారం గురుకుల్ విద్యాలయాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, కబ్జాలకు గురవుతున్న స్థలాలను పరిశీలించారు. గురుకుల్ విద్యాలయ నిర్వీర్యానికి గల కారణాలను మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, పూర్వ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ఆర్టీసీబస్టాండ్, బాల,బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ మాట్లాడుతు వేల కోట్ల ఆస్తులు ఉన్న గురుకుల్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రణాళికలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న జడ్పీ ఉన్నత బాల, బాలికల పాఠశాలలను గురుకుల విద్యాలయ ఆవరణలోకి మార్చాలని, గురుకుల విద్యాలయాలతో పాటు హాస్టళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఘట్‌కేసర్, కీసర, మేడిపల్లి, బీబీనగర్ మండలాలకు చెందిన ప్రతి ఒక్కరికి కేజీ టూ పీజీ విద్యను అందించేలా విద్యాలయాల సముదాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. గురుకుల్ విద్యాలయానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి అందించనున్నట్లు ఉమ్మడి జిల్లా గురుకుల విద్యాలయాల కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ప్రేమ్ కుమార్, కొత్తకొండ వెంకటేశ్, ఇమ్ము ఉన్నారు.

JAGRUTI CO-OPERATIVE URBAN BANK LTD.
37-77/1, Defence Colony, Secunderabad-500 094, T.S.
www.jagrutibank.com, Ph: 040-27112521, 9392567208.

NOTICE FOR GENERAL BODY MEETING

Notice is hereby given that the General Body Meeting of the Shareholders of **JAGRUTI CO-OPERATIVE URBAN BANK LTD.** will be held on **23rd March, 2025, Sunday at 11.00 AM at 37-77/1, Defence Colony, Near Neredmet X Roads, Secunderabad-500 094.**

AGENDA

1. Address by the Chairman.
2. To confirm the Minutes of Annual General Meeting held on 15-08-2024.
3. Performance of the Bank from 01-04-2024 to 28-02-2025.
4. Any other points with the permission of the Chair.
5. Vote of thanks.

By Order of the Chairman and Board of Directors
Sd/- Chief Executive Officer Place: Secunderabad, Date: 06-03-2025.

హెచ్‌సీయూను సందర్శించిన డిగ్రీ విద్యార్థులు

కేంద్రీయ విద్యాలయమును సందర్శించిన ఉప్పల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు.

రామంతపూర్, మార్చి 6: ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఏ, బీకాంలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గురువారం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని రాజనీతిశాస్త్ర, అర్థశాస్త్ర, చరిత్ర, సామాజిక శాస్త్ర విభాగం,వాణిజ్య, నిర్వహణ శాస్త్ర విభాగం ఆచార్యులు, పరిశోధక విద్యార్థులతో మమేకమయ్యారు. ఆయా విషయాల్లో ఇటీవల పరిశోధనల తీరును గురించి తెలుసుకున్నారు. అనంతరం విశ్వవిద్యాలయ గ్రంథాలయాన్ని సైతం సందర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులతో పలు అంశాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా నిర్వహణా శాస్త్ర ఆచార్యులు పి. రాజశేఖర్ నిర్వహణశాస్త్రతంతోఉపాధి అవకాశాలు అనే అంశంపై విద్యార్థులకు వివరించారు.

విద్యార్థులకు ఎం కాం, ఎంబీఏతో కెరియర్ ఎలా ఉంటుందో వివరించారు. ఈ కార్యక్రమంలో డా. సీహె చ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్, పి.వెంకటేశ్వర్లు అధ్యాపకులు,దామోదర్ పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ నేతలు

శామీర్‌పేట,మార్చి6: రైతు చైతన్యంతో దేశం అభివృద్ధి జరుగుతుందని రైతు రాజు చేయాలంటే ప్రభుత్వాలు రైతులను అన్న విధాలుగా ఆదుకోవాలని అఖిల భారతీయ అధ్యక్షుడు ఎన్నికైన కొండల సాయి రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు జోగినపల్లి శ్రీరంగారావులు అన్నారు. భారతీయ కిసాన్ సంగ్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో అఖిల భారతీయ అధ్యక్షులుగా నూతనంగాఎన్నికైన కొండల సాయి రెడ్డిని అలియాబాద్‌లోని రైతు వేదికలో గురువారం గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో కిసాన్ సంఘ్ మేడ్చల్ జిల్లాను ఒక శిక్షణ కేంద్రంగా ఏర్పాటు చేసుకొని ఇక్కడ నైపుణ్యం కలిగిన కార్యకర్తలచేత శిక్షణ ఇప్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు స్వావలంబన కల్పించే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పన్యాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి బోరంపేట మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు కె.సురేందర్‌రెడ్డి, పి సు బ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు పెద్దలు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

యూబీఐలో మహిళా దినోత్సవం

కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న సిబ్బంది

ఘట్‌కేసర్, మార్చి 6: ఘట్‌కేసర్ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వివేక్ కుమార్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ క్రిసోలైట్, ఆర్డీవో త్రిపర్ణ, సుమం త్, సంధ్యారాణి, రవికుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

13న నాగారం తైబజార్ వేలం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 6: తైబజార్‌కు ఈనెల 13న వేలం వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం మున్సిపల్ పరిధిలో 2025 -26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తైబజార్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని, వేలం పాటలో పాల్గొనే వారు రూ. 2లక్షల మున్సిపల్ కమిషనర్ నాగారం పేరున డీడీ తీసి ఈనెల 13న గురువారం ఉదయం 11.30 గంటల్లోపు కార్యాలయంలో సమర్పించి వేలంలో పాల్గొనాలని కమిషనర్ సూచించారు.

977 మంది విద్యార్థులు గైర్హాజరు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 6: ఇంటర్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో ఇంటర్ రెండో సంవత్సర పరీక్షలకు 62969 మంది విద్యార్థులు హాజరు కాగా, 977 మంది విద్యార్థులు గైహాజరైనట్లు అధికారులు తెలిపారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

ఉప్పల్ మార్చి 6: ఏపీఎస్ఏటెక్ మహీంద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ కోడింగ్, బిల్లింగ్‌లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు సెంటర్ మేనేజర్ పురుషోత్తం గోపి తెలిపారు. లైఫ్‌సైన్స్ విద్యార్థులు, కామర్స్ విద్యార్థులకు అవకాశం ఉంటుందన్నారు. బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఎంకాం, గ్రాడ్యుయేట్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:30 వరకు 100 రోజుల శిక్షణ అనంతరం 20 రోజుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 4 నెలలకు ఒక బ్యాచ్ ఉంటుందన్నారు. ఈ బ్యాచ్‌లో అమ్మాయిలకు మాత్రమే అవకాశం ఉందని, బ్యాచ్ ఓరియంటేషన్ ఈనెల15న హబ్సిగూడ సెంటర్‌లో ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 9154990132, 9154990 130, 9154990130 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం

ప్రవీణ్‌కుమార్(ఫైల్)

జవహర్‌నగర్,మార్చి 6: ఆటో డ్రైవర్ అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి అంబేద్కర్‌నగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకా రం... కార్పొరేషన్ పరిధి అంబేద్కర్‌నగర్‌లో చింత ప్రవీణ్‌కుమార్, భార్య మేఘనా, పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. ప్రవీణ్‌కుమార్‌కు గబ్బిలాల్‌పేట్‌కు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఇంటి నుంచి వెళ్ళిపోయేవాడు. గతంలో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ప్రవీణ్‌కుమార్‌ను పట్టుకుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ క్రమంలో ప్రవీణ్‌కుమార్(36) జనవరి 25న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ప్రవీణ్‌కుమార్ ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని చెప్పకుండా ఇంటి నుంచి వెలుతున్నాడని భార్య మేఘనా జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అర్చరీ కోచ్ మోసం

- జాతీయ స్థాయి పోటీలకు క్రీడాకారుడు దూరం
- అండగా నిలిచిన అర్చరీ అసోసియేషన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నిఖిత్ శ్రీ తల్లిదండ్రులు సోనాగోశ్, క్రాంతి కుమార్

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 6: క్రీడాకారుడు కోచ్ చేతిలో దగా పడ్డాడు. జాతీయ స్థాయిలో సత్తా చాట్టేందుకు సిద్ధమైన సమయంలో పోటీలకే దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలోని రిఖ్విల్ పోర్డ్ పాఠశాలలో 3వ తరగతి చదువుకుంటున్న నిఖిత్‌శ్రీ పరిస్థితి. అర్చరీ క్రీడపై అతడికి ఉన్న మక్కువను గుర్తించిన తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే తర్ఫీదునిస్తూ ప్రోత్సహించారు. 2021 లో జరిగిన జాతీయ స్థాయిలో పోటీల్లో అండర్ 10విభాగం పాల్గొని, వెండి పతకం సాధించాడు. జాతీయ స్థాయిలో అర్చరీ పోటీలో మెరుగ్గా రాణించేందుకు నిఖిత్‌శ్రీకి రూ 2.50లక్షలతో అర్చరీ పరికరాలను సైతం కొనుగోలు చేసి గణేశ్ అనే కోచ్ వద్ద శిక్షణకు అతడి తల్లిదండ్రులు పంపిచారు. 33 నెలలుగా కోచ్ సహాయంతో మెరిట్ మార్కులతో రాణిస్తూప్రాక్టీస్ చేస్తున్నాడు. గత నెల ఫిబ్రవరిలో కోచ్ గణేశ్, నిఖిత్ శ్రీపై నిర్లక్ష్యం చేయడంతో తల్లితండ్రులు కోచ్‌పై మండిపడ్డారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న గణేశ్ వాట్సప్ గ్రూప్‌లో తండ్రి నంబర్‌ను తొలగించాలని అడ్మిన్‌ను కోరాడు. వెంటనే వాళ్ళు నిఖిత్ శ్రీ తండ్రి నంబర్‌ను వాట్సప్ గ్రూప్ నుంచి తొలగించారు. వాట్సప్‌ను చూసుకోకుండా తండ్రి అలాగే ఉండిపోయారు. ఫిబ్రవరిలోనే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు నిఖిత్ శ్రీ రాకపోవడంతో పశ్చిమ బెంగాల్ నుంచి తెలిసిన వ్యక్తి ఫోన్ చేసి అర్చరీ పోటీల్లో నిఖిత్ శ్రీ పేరు ఎందుకు లేదని అతను నిఖిత్‌శ్రీ తండ్రిని అడిగాడు. అప్పటి వరకు క్రీడల గురించి సమాచారం తెలియని నిఖిత్ శ్రీ తండ్రి వెంటనే అర్చరీ అసోసియేషన్ హెడ్ కోచ్ డాక్టర్ రవిశంకర్ దృష్టికి ఈవిషయాన్ని తీసుకెళ్లాడు. తన కుమారుడు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న అర్చరీ పోటీలకు కోచ్ గణేశ్ వెళ్లకుండా మోసం చేశాడని ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఆయన నిఖిత్ శ్రీకి అర్చరీ అసోసియేషన్ అండగా ఉంటుందని, అర్చరీ కోచ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్చరీ క్రీడాకారులకు అర్చరీ క్రీడల్లో మోసం జరుగకుండా ఉండాలని , మోసం చేసే కోచ్‌లను నమ్మొద్దని నిఖిత్ శ్రీ తల్లి తండ్రులు సోనా గోశ్ క్రాంతి కుమార్ విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మేడ్చల్, మార్చి6: మేడ్చల్ పట్టణ పరిధిలో యూటర్న్‌లు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, ట్రాఫిక్ పోలీసులు బస్టాండ్, వివేకానంద విగ్రహానికి సమీపంలో యూటర్న్‌ను ఏర్పాటు చేశారు. గురువారం ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్ ఆధ్వర్యంలో పిల్లర్ నంబరు 18, 19 మధ్యలో యూటర్న్‌ను ఏర్పాటు చేశారు. గతంలో అంబేద్కర్ విగ్రహం తద్వారా దాదాపు 800 మీటర్లు దూరంలో ఉన్న సత్యసాయి పెట్రోల్ బంక్ వద్ద మాత్రమే ఉండేది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చేది. ఇప్పుడు తెరిచిన యూటర్న్‌తో రోడ్డు దాటే వాహనదారులకు కొంత ఉపశమనం లభిస్తుంది.

యూటర్న్‌ను ఏర్పాటును పర్యవేక్షిస్తున్న ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత

మేడ్చల్, మార్చి 6: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి కళాశాలలో జరిగిన అంతర్ కళాశాల స్థాయి పోటీల్లో సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. కళాశాల కబడ్డీ జట్టు విజేతలుగా నిలవగా వరలక్ష్మి 100 మీటర్ల పరుగు పందెంలో, హరి విజయ్ షాట్‌పుట్‌లో స్వర్ణ పతకాలను సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి , అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పీఆర్‌వో. రవి సుధాకర్, పీడీ వెంకట నారాయణ ప్రత్యేకంగా అభినందించారు.

ఇరు వర్గాలపై కేసు నమోదు

పీర్జాదిగూడ మార్చి6: మద్యం మార్ట్‌లో పనిచేస్తున్న వ్యక్తులను యాజమాన్యం కిడ్నాప్ చేసిన ఘటన కలకలం రేపింది. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చెంగిచెర్ల ఎక్స్ రోడ్డులో ఉన్న ఓ లిక్కర్ మార్ట్‌కు చెందిన వ్యాపారులు నందగిరి రాజు, సంతోశ్‌రెడ్డి, శివ కృష్ణ గౌడ్, దామోదర్ రెడ్డి, బండి రమేశ్, సాయి తమ మద్యం మార్ట్‌లో పనిచేసే వ్యక్తులు ఉడతల కిరణ్ కుమార్, బండారు భాను ప్రకాశ్‌లు అవకతవకలు పాల్పడ్డారని వారిని కిడ్నాప్ చేసి రెండు రోజుల పాటు వివిధ ప్రాంతాలకు వాహనంలో తిప్పుతూ తీవ్రంగా కొట్టి చెక్కులపై సంతకాలు చేయించుకున్నారని బాధితులు మేడిపల్లి పీఎస్ లో గురువారం ఫిర్యాదు చేశారు. యజమానులు కూడా తమ షాపులో వచ్చిన డబ్బులను వాడుకొని అవకతవకులకు పాల్పడ్డారని సిబ్బందిపై మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ ఈవినింగ్, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఈవినింగ్‌కోర్సుల సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

ఇఫ్లూ వీసీగా ప్రొఫెసర్ నాగరాజు

ప్రొఫెసర్ నాగలపల్లి నాగరాజు

ఉస్మానియా యూనివర్సిటీ: ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) నూతన వైస్ ఛాన్సర్గా ప్రొఫెసర్ నాగలపల్లి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈ పదవిలో ఐదేళ్లు గానీ, ఆయనకు 70 ఏళ్ల వయసు వచ్చేవరకు గానీ (ఏది ముందైతే అది) ఉండనున్నారు. ఇంగ్లీష్ సాహిత్యం విభాగానికి చెందిన ఆయన ప్రస్తుతం ఒడిశాలోని గంగాధర్ మెహర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్గా సేవలు అందిస్తున్నారు. ఆయన సుదీర్ఘకాలం సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటకలో అధ్యాపకుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ శ్రీమతి కె. ఆరతి, W/o. శ్రీ కె. జగన్నాధరావు, వయస్సు సుమారు 52 సంవత్సరాలు, గృహిణి, నివాసం: 411, మై హోమ్ నవద్వీప అపార్ట్‌మెంట్స్, పత్రికా నగర్, మాదాపూర్, హైదరాబాద్, 500 081, నా క్లయింట్ పూర్తి యజమాని అయిన ఒరిజినల్ సేల్ డీడ్ నం. 101/2008 మరియు 5 జనవరి, 2008 తేదీ తప్పిపోయిందని సాధారణ ప్రజలకు మరియు హక్కుదారులకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. ''పారడైజ్ పార్క్'' లోని సర్వే నెం. 326/భాగంలో ఉన్న 200.0 చదరపు గజాలు లేదా 167.2 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న వ్యవసాయ స్థలం నెం. 1118 లోని ఆ భాగం అంతా, ఔషాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా) వద్ద ఉంది. ఈ రిజిస్టర్డ్ సేల్ డీడ్ మెస్సర్స్ శ్రీనిధి హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి.శ్రీనివాస్ రెడ్డి S/o. శ్రీ వెంకు రెడ్డి, సుమారు 65 సంవత్సరాలు, సి/ఓ. ప్లాట్ నెం. 101 & 102, 1వ అంతస్తు, ఎస్.ఆర్. కాంప్లెక్స్, సి.సి.ఎం.బి. హబ్సిగూడ ఎదురుగా, హైదరాబాద్-500007 మరియు శ్రీమతి కె. ఆరతి, శ్రీ కె.వి. జగన్నాధరావు పేరు మీద నమోదు చేయబడి ఉన్న ఈ స్థలం ఉత్తరం: ఫామ్ సైట్ నం. 1117, దక్షిణం: 30'-0" వైడ్ రోడ్, తూర్పు: ఫామ్ సైట్ నం. 1095, పశ్చిమం: 40'-0" వైడ్ రోడ్‌గా సరిహద్దుగా ఉంది, కొన్ని నెలల క్రితం పత్రాల హార్డ్ కాపీలను తయారు చేస్తున్నప్పుడు అది తప్పిపోయింది మరియు అప్పటి నుండి అది కనుగొనబడలేదు.

అందువల్ల పైన పేర్కొన్న ఆస్తిపై ఏవైనా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, ఆసక్తి లేదా హక్కులు ఉన్న ఎవరైనా వ్యక్తి(లు), ఆర్థిక సంస్థలు, ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోపు డాక్యుమెంటరీ రుజువుతో పాటు లిఖితపూర్వకంగా దిగువ సంతకం చేసిన వ్యక్తికి సమర్పించాలని ఇందుమూలంగా అభ్యర్థించబడుతున్నాయి. తప్పిపోయిన పత్రాన్ని ఎవరైనా కనుగొంటే, దయచేసి దానిని దిగువ సంతకం చేసిన వ్యక్తికి అందజేయాలని వారు కోరుతున్నారు.

మెస్సర్స్ వి.ఎస్.కె. అండ్ కో.,
అడ్వకేట్స్
5బి, 5వ అంతస్తు, సూర్య సైబర్ స్పేస్, ఇమేజ్ HSPTL రోడ్ ఎదురుగా, గ్రౌండ్ ఫ్లోర్, మాదాపూర్, మెట్రో పిల్లర్ నెం. C1762, హైదరాబాద్-500081, సెల్: 7331144558